**పత్రికా ప్రకటన** **తేది. 02.03.2017.**

## పర్మిషన్ లేకుండా ధర్నా నిర్వహించినందుకు వెల్లంపల్లి శ్రీనివాస్‌కి నోటీసు ఇచ్చి విడుదల

- వెల్లంపల్లి శ్రీనివాస్ ధర్నా నిర్వహించడానికి ఎటువంటి అనుమతి ఇవ్వలేదు.

- వివిద కారాణాలపై పలువురు ధార్నా చౌక్ నందు ధర్నాలు నిర్వహించుకోవడానికి అనుమతి కోరడం జరిగింది. కాని నగరంలో ఇంటర్‌మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున ధర్నాకార్యక్రమాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం ఏర్పడి విధ్యార్థులకు అసౌకర్యం కలుగుతుందని, ఆ కార్యక్రమాలను ఇంటర్‌మీడియట్ పరీక్షల అనంతరం నిర్వహించుకోవాలని కోరడమైనది. దానిపై వారందరూ తమ కార్యక్రమాలను వాయిదా వేసుకోవడం జరిగింది. కాని వెల్లంపల్లి శ్రీనివాస్ ఎంత నచ్చ చెప్పినా వినకుండా, విధినిర్వహణలో ఉన్న ఎస్.ఐ.పై దౌర్జన్యం చేసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి సామాన్యప్రజలకు అసౌకర్యం కలిగించారు.

- నగరంలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న సమయంలో అనుమతి లేకుండా ఎక్కడా ఎటువంటి కార్యక్రమాలను చేపట్టరాదు. కాని వెల్లంపల్లి శ్రీనివాస్ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌ను ఉల్లంఘించి దర్నానిర్వహించారు. అంతేకాకుండా విధినిర్వహణలో ఉన్న ఎస్.ఐ.పై దౌర్జన్యానికి దిగారు.

- వెల్లంపల్లి శ్రీనివాస్‌ను అదుపులోనికి తీసుకుని నోటీసులు ఇచ్చి విడుదల చేయడం జరిగింది.

---xx---